ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 3 | ఆగస్టు | 2025 | పేజీలు: 6



4

సంపూర్ణత అభియాన్‌లో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమం




# విద్య, వైద్యరంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉంది

200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు

రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

2



# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు

*జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్*

**రామకృష్ణాపూర్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో మిగతా 6లో..




6

## కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్



2

## శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరం

# విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

- మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉంది
- 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్లోని కాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి ప్రారంభించి,విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందించిన అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం



ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహం, పలు పాఠశాలలలో భోజనశాల, వంటశాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు అందిన 3 వేల 967 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన 3 వేల 220 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్హత గల లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా జాతీయ స్థాయి బంగారు పతక పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**నార్నూర్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమరోహ కార్యక్రమములో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు, హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన కారయక్రమములో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్, రాజర్షి షా గారికి బంగారు పతకం బహుకరించారు, అలగే డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, ఎంపీడీవో రాథోడ్ గంగా సింగ్, ఐకెపి ఎపిఎం మైస రమేష్, సిడిపిఓ శారద , ఏవో రమేష్ ఉత్తమ సేవ మరియు ప్రతిభ పురస్కారాలు అందచేయడము జరిగింది. ఈ సందర్భముగా గవర్నర్ మాట్లాడుతు నీతి ఆయోగ్ కార్యక్రమము అనేది అత్తడుగు జిల్లాలు, మండలనుమెరుగు పరుచుట కోరకు చెప్పిన కార్యక్రమము ఈ కార్యక్రమములో ఉత్తమ ప్రతిభ కపరిచిన జిల్లా అధికారులకు బ్లాక్ స్థాయి అధికారు లకు అభినందనలు, శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర రోడ్డు రావణ ,బీసీ సంక్షేమ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సి ఎస్ రామకృష్ణ, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మరియూ ఇతర జాతీయ, రాష్ట్ర స్థై ఐఏఎస్ అధికారులు 9 జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన గజానంద్ నాయక్



**నార్నూర్ ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)** నార్నూర్ మాజీ కో అప్షన్ మెంబర్ జాకీరుల్లా ఖాన్ సోదరుడు మృతి చెందడంతో విషయం తెలుసుకొని వారికీ కుటుంబాన్ని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తం, బ్రీజులాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు లోకండే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాదవ్ కైలాస్, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డ్ ఇంచార్జ్ మణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేసిన దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గోడిసేల మనోహర్ (మణి) పుట్టినరోజు సందర్బంగా వారికీ శుభాకాంక్షలు తెలియ చేసిన బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు గౌరనీయులు దుర్గం చిన్నయ్య , వారి తో పాటు టౌన్ యూత్ ప్రెసిడెంట్ అరుణ్ ,టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ భాయ్ ,టౌన్ జనరల్ సెక్రటరీ ఆకుల సాయి (లడ్డు) యువనాయకులు రవితేజ పాల్గొన్నారు.



# శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరం

## ఉట్నూర్ సి.డి.పి.ఓ. మాస ఉమాదేవి

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2, (ప్రజా జ్యోతి)** శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని ఉట్నూర్ సి.డి. పి.ఓ. మాస ఉమాదేవి అన్నా రు. శనివారం ఉట్నూర్ మండ లం లోని ఎం.ఆర్.ఓ. కాలనీ లో గల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, గ్రామ పోషణ ఆరోగ్య దినం కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ. మా ట్లాడుతూ అప్పుడే పుట్టిన ప సి పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని, ప్రసవానికి ముందు నుండి జాగ్రత్తలు తీ సుకోవాలని, ప్రసవం అయిన అరగంట నుండి గంటలోపు మొదటగా వచ్చే ముర్రుపాలు పిల్లలకు ఇవ్వాలని తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భా గంగా ప్రసవానికి తీసుకోవలసి న జాగ్రత్తలు, బిడ్డకు పాలు ప ట్టే విధానాలు, మహిళలకు వివరించడం జరిగిందని, పిల్ల లకు సరిపడా పాలు రావడం కొరకు బాలింతలు తీసుకోవ లసిన పోషకాహారం పై వివరిం చడం జరిగిందని తెలిపారు. తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు, తల్లికి కలిగే లాభాలపై అవగాహన కల్పించ డం జరిగిందని తెలిపారు. వ ర్షాకాలంలో తల్లి,పిల్లల సంక్షే మం కొరకు పాటించవలసిన పరిశుభ్రత, తీసుకోవలసిన ఆ హారం, త్రాగునీరు ఇతర అంశా లపై వివరించడం



జరిగిందని తెలిపారు. 3 సంవత్సరాల వ యసు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు తప్పని సరిగా పంపించాలని, ఆట పా టలతో పాటు విద్య అందించ డం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూప ర్ వైజర్ జయశీల,ఆరోగ్య కా ర్యకర్త గౌడని బాయి, సెక్టార్ సూపర్వైజర్ మంజు లత తది తరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవా న్నీ విజయవంతం చెయ్యండి

*ప్రతి ఆదివాసీ గూడాల్లో, రాయి సెంటర్ లలో పండుగలు జరుపుకోవాలి*
*రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం పిలుపు*



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 2,( ప్రజా జ్యోతి)** ఈ నెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా రాష్ట్రం లో ఆదివాసి గిరిజనులు ఘ నంగా జరుపుకోవాలని, ప్రతి ఆదివాసీ గూడాల్లో, గ్రామాల్లో ఒక పండుగ వాతావరణంలో ఆదివాసి దినోత్సవాన్ని నిర్వ హించాలని రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు పిలుపు ని చ్చారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివా సం లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ప్ర పంచ ఆదివాసీ దినోత్సవాన్నీ పురస్కరించుకొని ఆసిఫాబాద్ లో భారీ ర్యాలీ, భహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటార ని, అన్ని ఆదివాసీ తెగలు, ఆ దివాసీ సంఘాల నాయకులు పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఉట్నూర్, ఆదిలాబాద్ జిల్లా లో ని ప్రతి ఆదివాసీ గుడాల్లో రాయి సెంటర్ లలో ఆదివాసీ దినోత్సవాన్నీ ఘనంగా జరుపు కోవాలని సూచించారు. ఆది వాసీల సంస్కృతి సంప్రదాయ లను కాపాడుకుంటూ ప్రతి ఒ క్కరు ముందుకు సాగాలన్నా రు. ఈ సమావేశంలో రాజ్ గోం డ్ సేవ సమితి ఆదిలాబాద్ జి ల్లా అధ్యక్షులు పంద్రం శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సేడ్మకి ఆ నంద్ రావు, కుంర శ్యామ్ రా వు, జంగు పటేల్, శేష్ రావు, శ్యామ్ రావు, సునీల్, రాజు, ఉపేందర్, హన్ను పటేల్, కోరేం గా విజయ్, మనోహర్, మారు తీ, మాణిక్ రావు, సూర్యబాన్, చిత్రు, తదితరులు పాల్గొన్నా రు.

## స్మశాన వాటిక, కబ్రస్తాన్ లకు ప్రహరీ గోడ నిర్మించాలి



**సిరికొండ, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని మొదటి, రెండు, మూడు, నాలుగు, అయిదవ వార్డ్ ప్రజల సౌకర్యా ర్థం ఏర్పాటు చేసిన స్మశాన వాటిక, కబ్రా స్థాన్‌లకు ప్రహరీ గోడా నిర్మాణానికి నిధులు మం జూరు చేయాలని స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు విన్న వించారు. శనివారం నేరేడు గుండెలోని తన స్వగృహంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. సిరికొండ లో ఎవరైనా మరణిస్తే అంత్యక్రి యలు నిర్వహించడానికి ఇ బ్బందిగా ఉందని, ప్రహరీ గోడలు నిర్మించాలని కోరారు. ఇం దులో మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ ఉపసర్పంచ్ తోకల చి న్న రాజన్న లు పాల్గొన్నారు. దీనిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్మశాన వాటిక, కబ్రస్థాన్ లకు నిధులు మంజూరు చేసిందుకు ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి వెంటనే మంజూరయ్యే విధంగా చర్యలు తీసు కుంటా నని హామీ ఇచ్చారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి



**జైనూర్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైలు మండలంలోని గౌరీ గ్రామంలో తల్లి ముర్రు పాలు బిడ్డలకు కలిగే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని జైనూర్ సిడిపిఓ ఇందిరా అన్నారు. శనివారం మండలంలోని గౌరి. 1. అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లి పాలవారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై నూర్ సిడిపిఓ ఇందిర మాట్లాడుతూ తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వలని: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండని మాతృత్వము ఒక వరము. గర్భవతులందరూ ప్రసవం జరిగే వరకు రక్తహీనత లేకుండా చూసుకోవాలి హాస్పిటల్ చెకప్స్ చేయించుకోవాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ మహిళలు హాస్పిటల్లో ప్రసవం అవ్వాలని బిడ్డ జన్మించిన వెంటనే తల్లిపాలు పట్టించాలని,ఆ సమయంలోనే బిడ్డ చాలా యాక్టివ్ గా ఉంటుందని అన్నారు. మొట్టమొదటగా వచ్చే తల్లిపాలను ముర్రుపాలు అంటారు ముర్రుపాలలో కోలాస్త్రం ఉంటుంది . బిడ్డకు మొట్టమొదటిగా ఇచ్చే వ్యాక్సిన్ ముర్రుపాలు ఇవి పట్టించడం వలన బిడ్డకు జీవితకాలము ఇమ్యూనిటీ ఉంటుంది ప్రతి తల్లి ఇది గమనించాలని స్తతర్వాత ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు( ఇతర ఎలాంటి ఆహార పదార్థాలు ఇవ్వకపోవడం) ఇవ్వాలని ఆపై రెండు సంవత్సరంల వరకు తల్లిపాలు ఇస్తూ ఏడవ నెల నుంచి అనుబంధాహారం మొదలు పెట్టాలి. దీనివలన బిడ్డ, తల్లి చాలా ఆరోగ్యంగా ఉంటారు కాన్పుకు కాన్పుకు గ్యాప్ ఏర్పడుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సరు అయిన వ్యాధులు రాకుండా కాపాడుతుందని,బిడ్డకు కూడా ఇలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బిడ్డకు పాలిచ్చేటప్పుడు తల్లి పరిశుభ్రతలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమ0లో సూపర్వైజర్ సొంబాయి, ఏఎన్ఎం సావిత్రి, ఆశావర్కర్లు ,అంగన్వాడి టీచర్లు విమల, సూర్యకాంత, షాహిదా బేగం, కమల, గర్భవతులు, తల్లులు మహిళలు పాల్గొన్నారు.

# నేడు జైనూర్‌లో ఆదివాసి దినోత్సవంపై సమావేశం



**జైనూర్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో ఈనెల 3 న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం పై కార్యాచరణ రూపొందించుటకు అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ కొమరం భీం జిల్లా అధ్యక్షుడు మడవి మనోహర్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, సెడమకి భగవంతరావు నాయకులు తెలిపారు. వారు శనివారం జైనూర్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి జైనూరు సరిపోదు లింగాపూర్ మండలాలకు చెందిన 9 తెగల ఆదివాసి సంఘాల నాయకులు హాజరుకావాలని వారు కోరారు. ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆదివాసి హక్కుల సాధన విషయాలపై గలంబిపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకు వెళ్లేందుకు కార్యచరణ ప్రణాళికపై చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశానికి మూడు మండలాల ఆదివాసి సంక్షేమ పరిషత్తుడు దెబ్బ రాజగోపాల్ సేవాసమితి రైస్ సెంటర్ సర్మెడీలు సంఘాల నాయకులు పాల్గొనాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆడ సోనే రావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కుడి మేత మాధవరావు, మడవి ఆనంద్ రావు, మడవి ఇంద్రసేన్ పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన తాండూర్ నాయకులు



**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మందమర్రిలోని అయన నివాసంలో శనివారం తాండూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి పనుల విషయంపై మంత్రితో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ ఈసా, మాజీ ఎంపీపీ సిరం శంకర్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర్లో ఎక్క...




**వాంకిడి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్లో శ్రావణమాస రెండో శనివారం సందర్భంగా మండల కేంద్రంలోని గంగపుత్రులచే ( అఖండ భజన )ఎక్క నిర్వహించారు, ఈ అఖండ భజన శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై, ఆదివారం 12 గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, తదనంతరం అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నామని, గంగపుత్రుల కార్యనిర్వహణ అధ్యక్షులు డొకే బీమా తెలిపారు, ఈ భజన కార్యక్రమంలో బావునే రమ, డోకే మొండి, బావనే నాందేవ్, టెంకే భీమా, బోయిరే నాగు, డోకే దుర్గాజీ, బావనే మొండి, బోయిరే మాధవ్, విభూతి శివశంకర్, సదశివ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఆదివారం మంచిర్యాలలో రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ పర్యటన



**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ ఉషా రాణి ఆదివారం మంచిర్యాల జిల్లాలో పర్యటించ నున్నట్లు జిల్లా వయోజన విద్యాశాఖ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లోని వయో జన విద్య కేంద్రాన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం 100% అక్షరా స్యత సాధించిన కాసిపేట మండలంలోని వయోజన విద్యా కేంద్రాన్ని పరిశీలిస్తారని వెల్లడించారు.

## భోగడగూడలో బోరింగ్ పాడై ప్లాట్ఫామ్ పాముల వాసస్థలం



**వాంకిడి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** ఆసిఫాబాద్ మండలం రహపెల్లి గ్రామపంచాయతి పరిధిలోని భోగడగూడలో బోరింగ్ ప్లాట్ఫామ్ పాడైపో వడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం పంచాయతీ ట్రాక్టర్ బోరింగ్ ప్లాట్ఫామ్ను ఢీకొట్టడంతో పగుళ్లు ఏర్పడి, అది పాముల వాసస్థలంగా మారిందని గ్రామస్థులు తెలిపారు. పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి వినతులు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తక్షణం రిపేర్ ప్లాట్ ఫామ్ చేయాలని భోగడగూడ ప్రజలు కోరుతున్నారు.

## సంపూర్ణత అభియాన్‌లో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమం



కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమ నిర్వహణలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమంగా నిలిచింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజ్ భవన్ దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

## రాథోడ్ బాపూ రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ





ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 2, (ప్రజాజ్యోతి) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు సోదరుడు రాథోడ్ నర్సింగ్ నా యక్ (టీచర్) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందారు. దింతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే , రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పరామర్శించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఇంటికి వెళ్ళి మృ తుడి చిత్రపటానికి పూల మా లలు వేసి నివాళులర్పించారు. నర్సింగ్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## జనహిత పాదయాత్రను విజయ వంతం చేయండి

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు**

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 2, (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాజ కీయ వ్యవహారాల ఇన్చార్జ్, ఏ ఐసీసీ కార్యదర్శి మీనాక్షి నట రాజన్ ల ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జనహిత పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి సూచించారు. 3న ఖానాపూర్ నియోజక వర్గం, ఖానాపూర్ మండలంలోని బాదన్ కుర్తి నుండి ప్రారంభం అవుతుందని, ఆదిలాబాద్ జి ల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, ఐఎన్‌టియుసి, ఎన్ఎస్‌యుఐ, నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రాజ్‌గోండ్ నూతన కార్యవర్గం ఎన్నిక



బోథ్, ఆగష్టు 2 (ప్రజాజ్యోతి) నేరడిగొండ మండల కేంద్రంలో శనివారం రాజ్ గోండ్ సేవా సమితి మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఆత్రం సోనేరావు అధ్యక్షులు ఆత్రం నగేష్ ప్రధాన కార్యదర్శి జుగ్నక్ ప్రకాష్ లను సర్వేడి ఎన్నుకున్నారు. లఖంపూర్ రాయి సెంటర్ సర్మేడి ఆత్రం గంగారాం రోల్ మామడ పటేల్ అర్క యాదవురావు యపాల్ గూడా పటేల్ మండడి భీంరావ్ బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావ్ మాజీ ఎంపిటిసి మండడి కృష్ణ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# మా భూమి రథయాత్ర సభను విజయవంతం చెయ్యండి

**మంచిర్యాల జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు**



రామకృష్ణాపూర్, ఆగష్టు 2 (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారం కోసం నిర్వహించే మా భూమి రథయాత్ర సభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం మా భూమి రథయాత్రకు సంబంధించిన కరపత్రాలను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 6న సాయంత్రం నాలుగు గంటలకు పాత కలెక్టర్ ఆఫీస్ వద్ద భవన నిర్మాణ సంఘం ఫంక్షన్ హాల్లో నిర్వహించే ఆవిర్భావ సభకు డాక్టర్ విశారాధన్ మహారాజ్ బీసీ ఎస్సీ, ఎస్టీల రాజాధికారం కోసం లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర ద్వారా అదిలాబాద్ జిల్లాలో ప్రారంభమై మంచిర్యాలకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మా భూమి రథయాత్రలో సంపూర్ణ భాగస్వాములు కావాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, ప్రధాన కార్యదర్శి మాచర్ల సదానందం, జిల్లా నాయకులు జంగంపల్లి రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్లపల్లి చంద్రశేఖర్, గుడిసెల సురేందర్, జలంపల్లి వెంకటేష్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, శాకాపురి భీమ్ సన్, బిక్షపతి, చంద్రమౌళి, అశోక్, గుండా రాయమల్లు, వేముల అశోక్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలి





ఆసిఫాబాద్, ఆగష్టు 2 (ప్రజాజ్యోతి) కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు శనివారం ఆసిఫాబాద్ సబ్ డివిజన్ కెరమెరి మండలం మోడీ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో షీటీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ విద్యార్థినులకు భద్రతా చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురి అయినట్లయితే వెంటనే ఆసిఫాబాద్ షీటీంని సంప్రదించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని జి.ప్రవీణ, ఉపాధ్యాయులు, షీటీం సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జైనూర్ నూతన ఏపీఎంగా శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

జైనూర్, ఆగష్టు 2 (ప్రజా జ్యోతి) జైనూర్ మండల నూతన ఏపీఎంగా నియామకమైన చిట్యాల శ్రీకాంత్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన నియామకమైన పత్రాన్ని మండల సమైక్య కోశాధికారికిఅందించారు. ఈ సందర్భంగా నూతన ఏపీఎం శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యోగులు మండల సమైక్య నాయకులారా అందరి సహకారంతో మండల సమైక్య గ్రామ సమైక్య సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని అందరు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య కోశాధికారి మల్లమ్మ, ఐకెపి ఉద్యోగులు జిల్లా పెళ్లి గణేష్, దత్త తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే





వాంకిడి, ఆగష్టు 2 (ప్రజాజ్యోతి) ఆసిఫాబాద్ నియోజకవర్గం వాంకిడి మండలంలోని రైతు వేదిక కేంద్రం లో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న, గౌరవ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, అధికారులకు ధన్యవాదములు రేషన్ కార్డుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు లేకుండా, అర్హులైన వారికే అందేలా చూడాలని రేషన్ కార్డుల పంపిణీ అనేది ఒక రాజకీయ కార్యక్రమం కాదని, ఇది సమాజంలోని పేద ప్రజల కడుపు నింపే కార్యక్రమం ఇంకా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి, తొంద రలో హామీలు అమలుచేయాలి భవిష్యత్తులో కూడా ప్రజలందరికీ అం డగా ఉంటానని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి వచ్చినందుకు ప్రజలకు అధికారులకు మరోసారి కృతజ్ఞతలు అని ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు అన్నారు. ఎంపీడీఓ, ఎమ్మార్వో, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్, సింగిల్ విండో చైర్మన్ పెంటయ్య, పారెపెల్లి అజయ్, ఎంగిలి రాకేష్, గుండి రవి, బబ్లు, కొండ రవి నాయకులు, పాల్గొన్నారు.

# బుద్ధిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలి



**ఆసిఫాబాద్ క్రైం ప్రతినిధి ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** చింతలమానేపల్లి మండలం బాబాపూర్ లోని గవర్నమెంట్ హై స్కూల్ లో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు శనివారం షీటీం ఆధ్వర్యంలో బాలికల భద్రత, విద్య వల్ల జీవిత విజయం అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌటాల సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు మంచి నడవడికను కలిగి ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని, శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసించాలని అన్నారు. బుద్ధిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని, పేర్కొన్నారు. బాలికలకు ఇతర కారణాల వల్ల ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల మానేపల్లి ఎస్సై నరేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం , షీ టీం సిబ్బంది స్వప్న, రజిని, దినేష్ లు పాల్గొన్నారు.

## 5న ఆదిలాబాద్‌లో మెగా జాబ్ మేళా

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 2,( ప్రజాజ్యోతి)** జిల్లా పరిపాలన, జిల్లా ఎంప్లా యిమెంట్ ఎక్స్ఛేంజ్, టాస్క్ సం యుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5 న ఆదిలాబాద్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ టియు భవన్‌లో ఉదయం 10:30 గంటల నుండి మెగాజాబ్ మేళా నిర్వహించనున్నారు. అందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేళాలో నిట్, ఆక్సిస్ బ్యాంక్, పేటీఎం, ఐడిబిఐ బ్యాంక్, కోటక్ బ్యాం క్, ఎచ్డి ఎఫ్ లైఫ్, మెడిప్లస్, ఇన్నోవ్, విజన్ ఇండియా, సదర్లాడ్ ఎం,ఆర్,ఎఫ్ వంటి 25కు పైగా ప్రముఖ సంస్థలు పా ల్గొననున్నాయి. విద్యార్హత పదవ తరగతి గాని ఇంటర్మీడి యట్, డిగ్రీ పూర్తి చేసిన 18సంవత్సరాలపై బడిన నిరుద్యోగులు, ప్రస్తు తం డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యా సం బంధిత ధ్రువపత్రాల ప్రతులతో హాజరు కావల సిందిగా అది కారులు సూచించారు. ఈ జాబ్ మేళా ద్వారా యువతకు ఉపా ధి అవకాశాలు లభించ నున్నా యని ఇట్టి అవకాశాన్ని విని యోగించు కోవాలని టాస్క్, టిఎస్‌కెసి సమన్వయకర్త టి.నర్సయ్య, ప్రొఫెసర్ డా.ఆచ్చి శ్రీనివాస్, ఇచ్చోడ ప్రభుత్వ డి గ్రీ కళాశాల ఇచ్చోడ ప్రిన్సిపా ల్ తెలిపారు.



## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికి ప్రభుత్వ పథకాలు: నారాయణ



**ఆసిఫాబాద్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** కొమురంభీ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల రైతు వేదికలో శనివారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ మాట్లాడారు..గత పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు. చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు, రేషన్ కార్డులు,సన్నబియ్యం,ఉచిత రెండు వందల యూనిట్లు కరెంట్,రైతు,భరోసా,రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు,తదితర ప్రభుత్వ పథకాలను ఇస్తుందని మండల అధ్యక్షుడు నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఈడెన్ గార్డెన్ పాఠశాల విద్యార్థులు

**సిర్పూర్ టౌన్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుకుదాం అని ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఇటుకలపహాడ్ లో జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ (టి)ఈడెన్ గార్డెన్స్ ప్రవేట్ స్కూల్ విద్యార్థులు మరియు ఇటులక పహాడ్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు అడవిలోని వివిధ నీటి కుంటలు, అడవి జంతువుల అడుగులను చూపించి జీవవైవిధ్యం యొక్క ఆవశ్యకతను, దాని కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు మోహన్ రావు, మోతిలాల్, అతారుద్దీన్, వందన, బీట్ ఆఫీసర్లు



లక్ష్మి, సంతోష్, మల్లికార్జున్, అరవింద్, నరేష్, అరుణ్ మరియు వాచర్లు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు కుడి కాలువ పూడిక తీయాలి



**కడెం, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు కుడి కాలువ పూడిక నిండి పోవడం వల్ల పంట పొలాలకు సక్రమం గా సాగు నీరు అందడం లేదని ఆ ఆయకట్ట రైతులు ఆందోళ న వ్యక్తం చేశారు. ఆ కాలువ తీసి తమను ఆదుకోవాలని ఆయకట్టు కు చెందిన కన్నా పూర్, కొండుకూర్, చిట్యాల్, బెల్లాల్ గ్రామాల రైతులు శని వారం ప్రాజెక్టు ఇరిగేషన్ కార్యా లయంలో వినతిపత్రం అంద జేసి నిరసన వ్యక్తం చేశారు. పూడికను త్వరగా తీసి రైతుల ను ఆదుకోవాలని ఇరిగేషన్ అధికారులను వేడుకున్న రైతు లు, లేనియెడల ధర్నాలు, రా స్తారోకోలు చేయడానికి సిద్ధమ ని కడెం మండల రైతులు హె చ్చరించార్ను.

## ఆర్ ఐ ఆడే కమలను కాసిపేట మండలంలోనే కొనసాగించాలి



**కాసిపేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** కాసిపేట మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆడే కమలను బదిలీ చేయవద్దని కాసిపేట మండలంలోనే కొనసాగించాలని కోరుతూ శనివారం ఆదివాసి నాయకులు తుడుం దెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ భోజన్నకు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు ఆర్ ఐఆడే కమల మండలంకు వచ్చినప్పటినుండి చురుకుగా పనిచేశారని వారి స్థానంలో శ్వేత రెడ్డి రాకుండా ఆడే కమలనే కొనసాగించాలని కోరారు.

## ముక్తార్ కుటుంబాన్ని పరామర్శించిన దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో గౌస్ ఏ అజాం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముక్తార్ భాయ్, కీర్తి శే,,4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ షేక్ యూసుఫ్ అమ్మ ఇటీవల స్వర్గస్థులు అయినారు అన్న విషయం తెలిసి గోల్బంగాళ్ల బస్తీలోని వారి నివాసానికి వెళ్లి,వారి కుటుంబానికి మనోధైర్యాని కల్పించి తమ ప్రగాఢ సానుభూతి ని తెలియ పరచిన బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య వారి తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కోప్షన్ మెంబర్ వాజిద్ ,టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ , టౌన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ కాలిమ్ ,టౌన్ యూత్ ప్రెసిడెంట్ అరుణ్ ,టౌన్ మైనారిటీ నాయకులు యునుస్, కాలిల్, సాజిద్, పాషా, అస్లాం, సర్వర్, రహీమ్, అను, మరియు 16 వ వార్డ్ ప్రెసిడెంట్ మద్దేల గోపి తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఆగస్టు 2( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం ఖానాపూర్ పాదయాత్రకు వస్తున్న సందర్భంగా, ఖానాపూర్ ఎమ్మెల్యే బెడ్మా బొజ్జుపటేల్ కార్యకర్తలతో రూట్ మ్యాప్ ను పరిశీలించారు సిఐ అజయ్ కుమార్ కి పలు సూచనలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలకు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుజ్జి పటేల్ వివరించారు మన వెంట కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# మెరుగైన వైద్య సదుపాయాలు

(మొదటి పేజీ తరువాయి... )

సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహశిల్దార్ సతీష్ కుమార్తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మండల తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల ధృవపత్రాల మంజూరు. కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు




**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అం దరివాడుగా పేదల పెన్నిధిగా పేరు గడించిన వ్యక్తి అని కాంగ్రె స్ నాయకులు గిమ్మసంతోష్ అన్నారు. శనివారం ఆదిలాబా ద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శ్రేణులతో కలిసి సుదర్శన్ రెడ్డి కటౌట్ ప్రక్కన ఆయన 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు కార్య క ర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఒక రికి ఒకరు తినిపించుకొని శు భాకంక్షలు తెలిపారు. వైఎస్ హయాంలో చేపట్టిన జలయ జ్ఞం పథకం సమయంలో భారీ నీటిపారుదల శాఖా మంత్రిగా ఆదిలాబాద్ జిల్లాకు ప్రాజక్టు లు తెచ్చి ఇక్కడి రైతాంగానికి ఎంతో మేలు చేసారని ఆయన సేవలను కొనియాడారు. ఆయ న నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి , రావుల సో మన్న, దొగ్గలి రాజేశ్వర్ , దాస రి ఆశన్న, ఎంఏ షకీల్ , రఫీఖ్ అజయ్, శ్రీలేఖ పాల్గొన్నారు.

## నార్నూర్ బ్లాక్‌కు జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం

*గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా*

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 2, (ప్రజా జ్యోతి)** నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పి రేషన్ బ్లాక్ నార్నూర్ లో శని వారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొ న్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సెర్ప్ సీఈవో దివ్య దేవ రాజన్ , తదితరులు పాల్గొన్నా రు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో నా ర్నూర్ మొదటి స్థానంలో నిలి చి ఏకైక స్వర్ణ పథకాన్ని గెలిచిం ది. ఆరోగ్య, పోషణ, వ్యవసా యం, విద్య, మౌలిక సదుపా యాలు తదితర ఆరు సూచిక లలో మెరుగైన పనితీరును ప్ర దర్శించినందుకే ఈ పురస్కా రం లభించింది.



# కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్

### ముస్లిం ల కోసమే కాంగ్రెస్ తాపత్రయం

### ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 2, (ప్రజా జ్యోతి)** బీసీ లందరూ తిరగ బడుతు న్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల పేరుతో కొత్త నాట కానికి తెరలేపారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లిం



లకు 10 శాతం రిజర్వేషన్ ని కట్టబెట్టడానికి బీసీ రిజర్వేషన్ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాల నలో 4 శాతం రిజర్వేషన్లు ఇ వ్వడంతోనే హైదరాబాదులో ముస్లిం కార్పొరేటర్ ల సంఖ్య పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీ లపై చిత్తశుద్ధి ఉంటే ముస్లింలు లేనటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రక టించాలని డిమాండ్ చేశారు. అనాడు ఎం బీసీ పేరుతో బీసీ లను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఈనాడు కాంగ్రెస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మరో మారు మోసగిస్తుందన్నా రు. బీసీల పై ప్రేమ ఉంటే మం త్రివర్గంలో బీసీ మంత్రి వర్గం శాతాన్ని ఎందుకు భర్తీ చేయ లేక పోతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమ లు చేసేంతవరకు బిజెపి కాంగ్రె స్ ని వెంటాడుతూనే ఉంటుం దన్నారు.

# సంపూర్ణత అభియాన్‌లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 2, (ప్రజా జ్యోతి)** ప్రజా సంక్షేమం కోసం ప్రభు త్వం చేపట్టిన సంపూర్ణత అభి యాన్ కార్యక్రమం అమలులో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూర్ అత్యుత్తమంగా నిలి చింది. శనివారం రాష్ట్ర రాజధా ని హైదరాబాద్ లోని రాజ్ భవ న్ లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్ లో భా గంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి, గిరి జనుల సంక్షేమం కోసం కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమ లు చేసి సంక్షేమ ఫలాలు అం దించడంలో అత్యుత్తమ సేవ లు అందించిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ –ఉట్నూరు ప్రా జెక్టు అధికారి ఖుష్బూ గుప్తా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం పొందారు.







